ఇంద్రియాలలో మొక్కలు నాటుతున్న సర్పంచ్ అలివేలు

మొక్కల సంరక్షణ అందరి బాధ్యత

● ఇంద్రియాల సర్పంచ్ అలివేలు

భూదాన్‌పోచంపల్లి, జనవరి 17 : మొక్కలు నాటి సంరక్షించాల్సిన బాధ్యత అందరిపై ఉందని ఇంద్రియాల సర్పంచ్ అలివేలు అన్నారు. బుధవారం మండలంలోని కమలానగర్, ఇంద్రియాలలో పోచంపల్లి ప్రభుత్వ జూనియర్ కళాశాల ఎన్ఎస్ఎస్ శిబిరం నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థులు మొక్కలు నాటారు. కార్యక్రమంలో ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం అధికారులు దుర్గం సాయివర్ధన్, వి.జ్యోతి పాల్గొన్నారు.

తెలంగాణ ఉద్యమకారుల నూతన కమిటీ ప్రతినిధులు

తెలంగాణ ఉద్యమకారుల ఐక్యవేదిక మండల కమిటీ

భూదాన్‌పోచంపల్లి, జనవరి 17 : తెలంగాణ మలిదశ ఉద్యమకారుల ఐక్యవేదిక మండల కమిటీని బుధవారం ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. మండలాధ్యక్షుడిగా దొడ్డ మోని చంద్రంయాదవ్, ఉపాధ్యక్షులుగా జింకల యాదగిరి, పొన్నమోని శ్రీశైలం, రావుల యాదగిరి, ప్రధాన కార్యదర్శిగా చిలువేరు బాలనర్సింహ, సహాయ కార్యదర్శులుగా ముసునూరి యాదగిరి, పెద్దల శేఖర్, కోశాధికారిగా చింతకింది కిరణ్, గౌరవ సలహాదారులుగా దుర్గం నరేశ్, తంతరపల్లి వెంకటేశ్, అధికార ప్రతినిధులుగా చింతల రామకృష్ణ, చేరాల ప్రకాశ్, కార్యవర్గ సభ్యులుగా సీత శ్రవణ్, కొట్టం కరుణాకర్‌రెడ్డి, సీత పాండు, గుండ్ల వెంకట్‌రెడ్డి, మెరుగు జెన్నయ్య, మంగళపల్లి శ్రీహరి, జాంగీర్‌పాషా, కొంక లక్ష్మీనారాయణ, కేమ విష్ణు, సింగనబోయిన సత్యనారాయణ, బొడ్డు జనార్దన్, తండ శ్రీశైలం, కటికరెడ్డి దామోదర్‌రెడ్డి, కుంటోళ్ల మహేశ్‌కుమార్, ఏనుగు వెంకట్‌రెడ్డి, మంగళపల్లి సత్యనారాయణ, పగడాల సత్యనారాయణ, కొంకి సత్యనారాయణ ఎన్నికయ్యారు.

భువనగిరి కలెక్టరేట్ : క్యాలెండర్‌ను ఆవిష్కరిస్తున్న డీఈఓ నారాయణరెడ్డి

క్యాలెండర్ ఆవిష్కరణ

భువనగిరి కలెక్టరేట్, జనవరి 17 : ఎస్సీ, ఎస్టీ, ఉపాధ్యాయ సంఘం ఆధ్వర్యంలో రూపొందించిన నూతన సంవత్సర క్యాలెండర్‌ను జిల్లా విద్యాశాఖాధికారి కే.నారాయణ రెడ్డి బుధవారం ఆవిష్కరించారు. కార్యక్రమంలో ఎస్సీ, ఎస్టీ, ఉపాధ్యాయ సంఘం రాష్ట్ర అధ్యక్షుడు కొంపల్లి భిక్షపతి, బహుజన ఉపాధ్యాయ సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఇటికాల రవీందర్, ఎస్సీ, ఎస్టీ, ప్రధాన కార్యదర్శి బొల్లెద్దు కరుణాకర్, రాష్ట్ర అసోసియేట్ అధ్యక్షుడు పాల్వాయి వెంకటయ్య, కృష్ణ, ఆర్గనైజింగ్ సెక్రటరీ బొడ్డు హుస్సేన్, జిల్లా ఉపాధ్యక్షుడు దున్న నగేశ్, దళిత సంఘాల ఐక్యవేదిక జిల్లా అధ్యక్షుడు బట్టు రామచంద్రయ్య, ఎస్సీ, ఎస్టీ, ఉపాధ్యాయ సంఘం జిల్లా అధ్యక్షుడు మేడె రామకృష్ణ, జిల్లా నాయకురాలు లీలావతి, సంజీవ్, పవన్ పాల్గొన్నారు.

ఆత్మకూరు(ఎం) : మండల కేంద్రంలోని ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో 1999–2000 సంవత్సరం 10వ తరగతి పూర్వ విద్యార్థులు రూపొందించిన క్యాలెండర్‌ను బుధవారం ఆవిష్కరించారు. కార్యక్రమంలో నరేందర్, స్వామి, రాంరెడ్డి, రవీందర్, గోవర్ధన్, గణేశ్, రమేశ్, మాధవరెడ్డి పాల్గొన్నారు.

బీబీనగర్‌లో అక్షింతలతో ఊరేగింపుగా వెళ్తున్న భక్తులు

అయోధ్య రాముడి అక్షింతల పంపిణీ

బీబీనగర్, జనవరి 17 : మండల కేంద్రంలో అయోధ్య రాముడి అంక్షితలను వాడవాడలా ఊరేగించి ఇంటింటికీ పంపిణీ చేశారు. కార్యక్రమంలో జడ్పీటీసీ గోలి ప్రణీతాపింగళ్‌రెడ్డి, సర్పంచ్ మల్లగారి భాగ్యలక్ష్మీ శ్రీనివాస్, నాయకులు కాసుల సత్యనారాయణగౌడ్, సన్నిబోయిన ప్రసాద్, మంగ అశోక్, బెండె ప్రవీణ్, పంజాల సురేష్‌గౌడ్, పిట్టల శ్రీనివాస్, పొట్ట నవీణ్ పాల్గొన్నారు.

భూదాన్‌పోచంపల్లి : పట్టణంలోని హస్తినాపురంకాలనీలో అయోధ్య రాముడి అక్షింతలు పంపిణీ చేశారు. కార్యక్రమంలో బల్ల దుర్వాసులు, కటకం తుకారాం, పోతగల్ల దానయ్య, పోతగల బాబు, పెద్దల నాగేశ్, చెరుకు నరేశ్, పెద్దల రమేశ్, లక్ష్మీనారాయణ, బాలనర్సింహ, బాలేందర్ పాల్గొన్నారు.

మేడ్చల్ జిల్లా కలెక్టరేట్‌లో బుధవారం మాక్‌డ్రిల్ నిర్వహిస్తున్న 10వ బెటాలియన్ డిజాస్టర్ ఫోర్స్ సిబ్బంది

అగ్నిప్రమాదాలపై

మాక్ డ్రిల్

సిటీబ్యూరో, జనవరి 17 (నమస్తే తెలంగాణ)/మేడ్చల్ కలెక్టరేట్ : అగ్ని ప్రమాద సమయంలో సమయస్ఫూర్తితో వ్యవహరిస్తే విలువైన ప్రాణాలను కాపాడుకోవచ్చని జీహెచ్ఎంసీ ఈవీడీఎం డైరెక్టర్ ప్రకాశ్‌రెడ్డి తెలిపారు. ఈ నెల 12 నుంచి 17వరకు ఈవీడీఎం ఆధ్వర్యంలో ఆర్సీ పురం డీమార్ట్, కూకట్‌పల్లి చెన్నై షాపింగ్ మాల్, అత్తాపూర్ సౌత్ ఇండియా షాపింగ్ మాల్, ఎస్‌డి రోడ్ భవన మల్టీస్టోరేజ్ కాంప్లెక్స్, ఎల్బీనగర్ లక్ష్మీ పద్మశాలీ హ్యాండ్లూమ్ అండ్ టెక్స్‌టైల్ మార్కెట్‌తో పాటు 19 చోట్ల అగ్ని ప్రమాదాల నివారణపై అవగాహన కల్పిస్తూ మాక్‌డ్రిల్ నిర్వహించినట్లు తెలిపారు. భవన నిర్మాణ వ్యర్థాలను తరలిస్తున్న వాహనాలపై చర్యలు తీసుకున్నామని, పార్కింగ్ పాలసీకి విరుద్ధంగా ఉన్న 26 వ్యాపార సంస్థలపై చర్యలు తీసుకున్నట్లు ఈవీడీఎం అధికారులు తెలిపారు. ఈవీడీఎం సేవలపై 040–29555500, 9000113667 నంబర్‌కు వాట్సాప్ చేయాలని తెలిపారు. ఇదిలా ఉంటే మేడ్చల్ జిల్లా కలెక్టరేట్‌లో బుధవారం అదనపు కలెక్టర్ విజయేంద్ర రెడ్డి ఆధ్వర్యంలో 10వ బెటాలియన్ డిజాస్టర్ ఫోర్స్ సీబీఆర్ఎం మాక్ డ్రిల్ నిర్వహించింది. కార్యక్రమంలో అడిషనల్ ఎస్పీ దామోదర్ సింగ్, ఇన్స్పెక్టర్ గౌతమ్ కుమార్ బృందం, డీఆర్‌వో హరిప్రియ, తదితరులు పాల్గొన్నారు.

ప్రభుత్వ పథకాల అర్హులను తేల్చేది అధికారులే..

● రాష్ట్ర రోడ్లు, భవనాల శాఖ మంత్రి కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి

● నల్లగొండలో పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపనలు

శివాజీనగర్‌లో రోడ్డు విస్తరణ పనులకు శంకుస్థాపన చేస్తున్న మంత్రి కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి, చిత్రంలో కలెక్టర్ హరిచందన

నల్లగొండ, జనవరి 17 : ఇక నుంచి రాష్ట్రవ్యాప్తంగా అధికారులే ప్రభుత్వ పథకాలకు అర్హులను ఎంపిక చేసి చెక్కులు అందజేస్తారని, తాము ఇందులో జోక్యం చేసుకోమని రాష్ట్ర రోడ్లు, భవనాల శాఖ మంత్రి కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి తెలిపారు. బుధవారం నల్లగొండ పట్టణంలో పలు అభివృద్ధి పనులకు ఆయన శంకుస్థాపనలు చేసి స్థానిక ఆర్డీఓ కార్యాలయంలో కల్యాణలక్ష్మి, షాదీముబారక్ చెక్కులను పంపిణీ చేశారు. అనంతరం నల్లగొండ మున్సిపాలిటీ అభివృద్ధి, స్కిల్ డెవలప్‌మెంట్ ద్వారా యువతకు శిక్షణపై కలెక్టరేట్‌లో సమీక్ష నిర్వహించారు. తొలుత శివాజీ నగర్‌లో శంకుస్థాపన సందర్భంగా మంత్రి మాట్లాడుతూ.. రాబోయే రోజుల్లో నల్లగొండ నలువైపులా ఇందిరమ్మ ఇండ్లు నిర్మించి బీసీ, ఎస్సీ, ఎస్టీ, మైనార్టీల సొంతింటి కలను నిజం చేస్తానన్నారు. యూపీఎస్సీ తరహాలో గ్రూప్ పరీక్షలు నిర్వహిస్తామని, ఫిబ్రవరిలో మెగా డీఎస్సీ ప్రకటిస్తామని తెలిపారు. త్వరలోనే 6 గ్యారెంటీలను 100 శాతం అమలు చేస్తామన్న మంత్రి, ఇప్పటికే మహిళలకు ఉచిత బస్సు ప్రయాణంతోపాటు రూ.10 లక్షల ఆరోగ్యశ్రీని అమలు చేస్తున్నామన్నారు. త్వరలో క్యాబినెట్‌లో నిర్ణయం తీసుకొని కల్యాణలక్ష్మి, షాదీముబారక్ ఆర్థిక సాయంతోపాటు తులం బంగారం అందజేస్తామని, అది కూడా పెండ్లి రోజే ఇచ్చేలా చర్యలు తీసుకుంటామన్నారు.

కల్యాణలక్ష్మి చెక్కుల పంపిణీ

ఆర్డీఓ కార్యాలయంలో నల్లగొండ నియోజకవర్గానికి చెందిన కల్యాణలక్ష్మి, షాదీముబారక్ చెక్కులను 244 మందికి అందచేశారు. అనంతరం కలెక్టర్ హరిచందనతోపాటు ఎస్పీ చందన దీప్తి, మున్సిపల్ అధికారులతో ప్రత్యేకంగా సమావేశమై నల్లగొండ పట్టణంలో పెండింగ్ అభివృద్ధి పనుల గురించి చర్చించారు. అనంతరం నిరుద్యోగులకు స్కిల్ డెవలప్‌మెంట్ గురించి సెంచూరియన్ యూనివర్సిటీ ప్రతినిధులతో జూమ్ మీటింగ్ ద్వారా వారు అందిస్తున్న ట్రైనింగ్ కోర్సుల గురించి తెలుసుకున్నారు. కమర్షియల్ వెహికిల్ మెయింటనెన్స్, మెడికల్ ల్యాబ్ టెక్నీషియన్, హైడ్రాలిక్ మెషిన్ ట్రైనింగ్, అడ్వాన్స్ వుడ్ ఇంజినీరింగ్, అపెరల్ మ్యానుఫ్యాక్చరింగ్, ట్రాన్స్‌ఫార్మర్ మ్యానుఫ్యాక్చరింగ్ సిస్టం, కేఫ్ కాఫీ డే వంటి బిజినెస్ మోడల్స్ ట్రైనింగ్, ఉపాధి కల్పన గురించి యూనివర్సిటీ ప్రతినిధులను అడిగి తెలుసుకున్నారు. క్లాక్ టవర్ వద్ద కళాభారతి నిర్మాణం, అందులో కల్పించాల్సిన సౌకర్యాల గురించి కలెక్టర్, ఇంజినీరింగ్ అధికారులకు మంత్రి దిశానిర్దేశం చేశారు. ఆయా కార్యక్రమాల్లో అదనపు కలెక్టర్ శ్రీనివాస్, మున్సిపల్ చైర్మన్ అబ్బగోని రమేశ్, ఫ్లోర్‌లీడర్ బుర్రి శ్రీనివాస్‌రెడ్డి, కమిషనర్ కందుకూరి వెంకటేశ్వర్లు, పబ్లిక్ హెల్త్ ఈఈ సత్యనారాయణ, రాములు, ఆర్డీఓ రవి, తాసీల్దార్ శ్రీనివాస్, మెడికల్ కళాశాల ప్రిన్సిపాల్ రాజకుమారి, జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి కొండల్‌రావు పాల్గొన్నారు.

పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపనలు

నల్లగొండ పట్టణంలో బుధవారం మంత్రి కోమటిరెడ్డి పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేశారు. తొలుతగా శివాజీనగర్ నుంచి పానగల్ రోడ్డు వరకు రూ.90 లక్షలతో చేపట్టిన రోడ్డు విస్తరణ పనులకు, అనంతరం ఎన్జీ కళాశాల నుంచి రామగిరి వరకు రూ.1.30 కోట్లతో చేపట్టిన బీటీ రోడ్డు విస్తరణ పనులకు శంకుస్థాపన చేశారు. ఆ తర్వాత బీట్ మార్కెట్‌లో నూతనంగా నిర్మించిన మార్కెట్ సెంటర్‌ని పరిశీలించి అక్కడ చేపట్టాల్సిన మార్పుల గురించి కలెక్టర్ హరిచందనకు పలు సూచనలు చేశారు. అలాగే పండ్ల మార్కెట్ వ్యాపారుల విజ్ఞప్తి మేరకు మార్కెట్ యార్డ్‌ను సందర్శించి వ్యాపారుల సమస్యలను సావధానంగా విని వాటిని త్వరలోనే పరిష్కరించుకుందామని వ్యాపారులకు తెలిపారు. అనంతరం జిల్లా కేంద్ర ప్రభుత్వ ఆస్పత్రిలో రూ.23.75 కోట్ల వ్యయంతో నిర్మించనున్న 50 పడకల క్రిటికల్ కేర్ బ్లాక్ భవనానికి మంత్రి జిల్లా కలెక్టర్ హరిచందన, ఎస్పీ చందన దీప్తి, రాష్ట్ర వైద్య ఆరోగ్య మౌలిక సదుపాయాల సంస్థ డీఈ అజీజ్‌లతో కలిసి శంకుస్థాపన చేశారు.

ఎస్సీ వర్గీకరణకు చట్టబద్ధత కల్పించాలి

● ఎమ్మార్పీఎస్ టీఎస్ రాష్ట్ర కోర్ కమిటీ సభ్యుడు గణేశ్ మాదిగ

సమావేశంలో మాట్లాడుతున్న గణేశ్‌మాదిగ

భువనగిరి కలెక్టరేట్, జనవరి 17 : పార్లమెంట్ సమావేశాల్లో ఎస్సీ వర్గీకరణకు చట్టబద్ధత కల్పించాలని ఎమ్మార్పీఎస్ టీఎస్ రాష్ట్ర కోర్ కమిటీ సభ్యుడు చిలుకమారి గణేశ్ మాదిగ అన్నారు. బుధవారం పట్టణ పరిధిలోని రాయగిరిలో చింతల శంకర్ మాదిగ అధ్యక్షతన జరిగిన సంఘం మండల సన్నాహక సమావేశంలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడారు. మాదిగ, మాదిగ ఉపకులాల చిరకాల కోరిక ఎస్సీ వర్గీకరణకు ఈ పార్లమెంట్ సమావేశాల్లోనే చట్టబద్ధత కల్పించాలని డిమాండ్ చేశారు. అనంతరం సంఘం మండల నూతన కమిటీని ఎన్నుకున్నారు. మండల కన్వీనర్లుగా రాములు, సిలివేరు అశోక్, ఇటుకల బంగారి, కోట స్వామి దాస్, కాశపాక ఎల్లయ్య, సిరిపంగ సురేశ్, సుక్క నర్సింహ, బుగ్గ చంద్రయ్య, అన్నంపట్ల పోచయ్య, గడ్డం అంజయ్య, పల్లీల స్వామి, సిరిపంగ లాలయ్య, జెర్రిపోతుల పాండు, జమ్ముల మైశయ్, సిరిపంగ కృష్ణ, బింగి రాధ, అడ్డెపు శ్రీనివాస్‌ను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. సమావేశంలో సురుపంగ సువర్ణ, చింతల శంకర్ మాదిగ, చాపల శంకర్‌మాదిగ, సిలివేరు స్వామిమాదిగ, ఆనంద్‌మాదిగ, చంద్రయ్యమాదిగ పాల్గొన్నారు.

డబుల్ రిజిస్ట్రేషన్ కేసులో వ్యక్తికి జైలు

అడ్డగూడూరు, జనవరి 17 : డబుల్ భూ రిజిస్ట్రేషన్ కేసులో దోషిగా తేలిన వ్యక్తికి న్యాయస్థానం మూడేండ్ల జైలు శిక్ష విధించింది. ఎస్ఐ నాగారాజు తెలిపిన వివరాల ప్రకారం.. మండలంలోని బొడ్డుగూడెం గ్రామానికి చెందిన తుమ్మల వెంకట్‌రెడ్డి గ్రామ శివారులో ఉన్న 20 గుంటల భూమిని తిరుమలగిరికి చెందిన కేసిడి వెంకట లక్ష్మారెడ్డికి 2013లో రిజిస్ట్రేషన్ చేశాడు. అయితే ఆ భూమిని 2008 లోనే తన కొడుకుల పేరున రిజిస్ట్రేషన్ చేయించాడు. మోసపూరితంగా వ్యవహరించి రిజిస్ట్రేషన్ చేయడంతో బాధితుడి ఫిర్యాదుతో కేసు నమోదైంది. విచారణలో దోషిగా తేలడంతో వెంకట్‌రెడ్డికి రామన్నపేట జ్యుడీషియల్ అదనపు ప్రథమశ్రేణి న్యాయమూర్తి చందన మూడేండ్ల జైలు, రూ.7 వేల జరిమానా విధించినట్లు ఎస్ఐ తెలిపారు.



గుండాల : మండల కేంద్రంలోని జడ్పీహెచ్ఎస్‌లో ఆత్మీయ సమ్మేళనంలో పాల్గొన్న పూర్వ విద్యార్థులు

అపూర్వ సమ్మేళనం

గుండాల జనవరి 17 : మండల కేంద్రంలోని జడ్పీహెచ్ఎస్‌లో 1986–87 బ్యాచ్‌కు చెందిన విద్యార్థులు గురువారం పాఠశాలలో ఆత్మీయ సమ్మేళనం నిర్వహించారు. ఆనాటి జ్ఞాపకాలను నెమరువేసుకున్నారు. అనంతరం విద్యాబుద్ధులు నేర్పిన గురువులను సన్మానించారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు జానకిరాములు, ఆలేటి సంజీవరెడ్డి, అంబటి నర్సయ్య, సత్యనారాయణ, పూర్వ విద్యార్థులు ఎండీ.షర్ఫొద్దీన్, పల్లెర్ల యాదయ్య, దొపాటి బక్కయ్య, బయ్యని చంద్రశేఖర్, అట్ల నర్సిరెడ్డి, యాదయ్య, వెంకటేశ్వర్లు, శైలజ, సువర్ణ, బాలరాణి, బాలకృష్ణ పాల్గొన్నారు.

పూర్వ విద్యార్థుల సమ్మేళనంలో పాల్గొన్న విద్యార్థులు

మహిళా డిగ్రీ కళాశాలలో..

భువనగిరి సిటీ : పట్టణంలోని స్టాన్‌ఫర్డ్ మహిళా డిగ్రీ కళాశాలలో 2013 – 14 బ్యాచ్‌కు చెందిన విద్యార్థులు బుధవారం కళాశాలలో పూర్వ విద్యార్థుల సమ్మేళనం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆనాటి జ్ఞాపకాలను గుర్తు చేసుకుంటూ ఆప్యాయంగా పలుకరించుకున్నారు. తమకు విద్యాబుద్ధులు నేర్పిన అధ్యాపకులను సన్మానించారు.

సింహం దత్తత

జూ పార్క్‌లోని ఆఫ్రికన్ లయన్ (మనోహర్)ను సంవత్సరం పాటు దత్తత నిమిత్తం రూ.3 లక్షల చెక్‌ను బుధవారం జూ పార్క్ క్యూరేటర్ డాక్టర్ సునీల్ ఎస్ హిరేమత్‌కు అందజేస్తున్న బొల్లారం అరేజిన్ ఫార్మాస్యూటికల్ కంపెనీ ప్రతినిధులు దీపక్, సత్యనారాయణ గిరి తదితరులు, ఇన్‌సెట్‌లో ఆఫ్రికన్ లయన్ మనోహర్ - చార్మినార్, జనవరి 17

గ్రామాలకు పల్లె వెలుగులను పునరుద్ధరించాలి

● యాదగిరిగుట్ట ఆర్టీసీ డిపో డీఎంకు కాంగ్రెస్ నాయకుల వినతి

డీఎంకు వినతి పత్రం ఇస్తున్న కాంగ్రెస్ నాయకులు

మోత్కూరు, జనవరి 17 : మోత్కూరు, అడ్డగూడూరు మండలాల్లోని గ్రామాలకు పల్లె వెలుగు బస్సులను పునరుద్ధరించాలని యాదగిరిగుట్ట ఆర్టీసీ డిపో మేనేజర్‌కు కాంగ్రెస్ నాయకులు బుధవారం వినతి పత్రం అందజేశారు. పార్టీ యూత్ జిల్లా కార్యదర్శి మందుల సురేశ్ మాట్లాడుతూ మోత్కూరు మండలంలోని దాచారం, సదర్శాపురం, ముశిపట్ల, దత్తప్పగూడెం, పాలడుగు, కూరెళ్ల, పల్లెర్ల, అడ్డగూడూరు మండలంలోని లక్ష్మీదేవికాల్వ, గట్టుసింగారం, కంచనపల్లి, డి రాపాక, వెల్దెవి, జానకీపురం గ్రామాలకు బస్సులను రద్దు చేసినట్లు తెలిపారు. బస్సులు రాక ప్రజలు ఇబ్బందులు పడుతున్నారని, అధికారులు రద్దు చేసిన బస్సులను పునరుద్ధరించాలని కోరారు. కార్యక్రమంలో నాయకులు చింత గణేశ్, వీర స్వామి, పల్లపు సమ్మయ్య పాల్గొన్నారు.

మైనర్ ర్యాష్ డ్రైవింగ్ తండ్రిపై కూడా కేసు

బంజారాహిల్స్, జనవరి 17 : డ్రైవింగ్ లైసెన్స్ లేకుండా కారు నడిపిస్తూ ర్యాష్ డ్రైవింగ్ చేసిన మైనర్‌తో పాటు అతడికి కారు ఇచ్చిన తండ్రిపై కూడా జూబ్లీహిల్స్ పోలీసులు కేసు నమోదు చేశారు. ఎర్రగడ్డకు చెందిన బంజరంగ్ అగర్వాల్ కొడుకు (17) మూడురోజుల క్రితం మెహదీపట్నం నుంచి జూబ్లీహిల్స్ రోడ్ నం 51వైపునకు కారులో అతివేగంగా వెళ్తూ జీహెచ్ఎంసీ డంప్ యార్డ్ వద్ద డివైడర్‌ను ఢీకొట్టాడు. పెట్రోలింగ్ పోలీసులు అక్కడకు చేరుకుని విచారణ చేపట్టగా కారు నడిపిన అబ్బాయికి లైసెన్స్ లేదని తేలింది. కారు అతడి తండ్రి భజరంగ్ అగర్వాల్ పేరుతో ఉంది. దీంతో ర్యాష్ డ్రైవింగ్ చేసిన కొడుకుతో పాటు తండ్రిపైనా పోలీసులు కేసు నమోదు చేశారు.

బ్యాడ్ డ్రైవర్స్ ఆఫ్ హైదరాబాద్..

నగరంలోని పలు ప్రాంతాల్లో అతివేగంగా ఖరీదైన కార్లను నడిపిస్తున్న దృశ్యాలను బ్యాడ్ డ్రైవర్స్ ఆఫ్ హైదరాబాద్ పేరుతో ఉన్న ట్విట్టర్ అకౌంట్స్‌లో పోస్ట్ చేస్తున్నారు. దీనిపై దృష్టి పెట్టిన ఉన్నతాధికారులు ఆదేశాల మేరకు జూబ్లీహిల్స్ కానిస్టేబుల్ తిప్పాజీ ఈ అకౌంట్‌లోని వీడియోలను పరిశీలించారు. జూబ్లీహిల్స్ రోడ్ నెం 45 నుంచి చెక్ పోస్ట్ వైపునకు ఓ కారు మితిమీరిన వేగంతో వెళ్తున్నట్లు గుర్తించి కేసు నమోదు చేశారు. బుధవారం కారును సీజ్ చేసి కారు నడిపిస్తున్న కొవ్వూరి సాయి రెడ్డిని అదుపులోకి తీసుకుని నోటీసులు జారీ చేశారు. మరోఘటనలో జూబ్లీహిల్స్ చెక్‌పోస్ట్ నుంచి కేబీఆర్ పార్కు వైపునకు జిగ్‌జాగ్ డ్రైవింగ్‌తో వెళ్తున్న కారును గుర్తించి కానిస్టేబుల్ తిప్పాజీ ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేశారు. కారు బంజారాహిల్స్ రోడ్ నం 7లోని రిచ్‌మౌంట్ వెంచర్స్ సంస్థ చీఫ్ ఇన్వెస్ట్‌మెంట్ ఆఫీసర్‌గా ఉన్న మ్యాడమ్ కార్తికేయ పేరుతో ఉన్నట్లు తేలింది. కాగా ట్విట్టర్‌లోని వీడియో 2నెలల క్రితం తీసిందని, కారును తానే నడిపానని ఏడుకొండలు అనే డ్రైవర్ బుధవారం పోలీసుల వద్దకు వచ్చాడు. అయితే కారు నడిపింది ఎవరు అనే దానిపై పోలీసులు సాంకేతిక ఆధారాలను సేకరిస్తున్నారు.

ఫిబ్రవరి 14న హైసియా సదస్సు

సిటీబ్యూరో, జనవరి 17 (నమస్తే తెలంగాణ) : హైసియా (హైదరాబాద్ సాఫ్ట్‌వేర్ ఎంటర్‌ప్రెన్యూర్స్ అసోసియేషన్) ఆధ్వర్యంలో 31వ నేషనల్ సమ్మిట్, అవార్డుల కార్యక్రమాన్ని ఫిబ్రవరి 14న మాదాపూర్‌లోని హెచ్ఐసీసీలో నిర్వహిస్తున్నట్లు నిర్వాహకులు తెలిపారు. ఈ ఏడాది ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ నేపథ్యంలో 'విల్ ఏఐ బిల్డ్ ఏ బెట్టర్ వరల్డ్' పేరుతో జాతీయ సదస్సు ఉంటుందన్నారు. వివిధ అంశాల్లో ప్రతిభ చూపిన కంపెనీలకు అవార్డుల ప్రదానం చేస్తామని తెలిపారు. వివరాలకు https://lnkd.in/ gjJNWh9U లో సంప్రదించాలని తెలిపారు.

ఆత్మకూరు(ఎం) : పల్లెపహాడ్‌లో ఆర్థిక సాయం అందిస్తున్న బీఆర్ఎస్ నాయకులు

ఆర్థిక సాయం

ఆత్మకూరు(ఎం), జనవరి 17 : మండల కేంద్రానికి చెందిన రాములు, పల్లెపహాడ్‌కు చెందిన సుంకరి కమలమ్మ మృతి చెందగా.. బీఆర్ఎస్ రాష్ట్ర నాయకుడు, కెహెచ్ఆర్ ఫౌండేషన్ చైర్మన్ కొప్పుల హరిదీప్‌రెడ్డి సమకూర్చిన రూ.15వేలను బీఆర్ఎస్ నాయకులు బుధవారం మృతుల కుటుంబ సభ్యులకు అందజేశారు. అదేవిధంగా పల్లెర్ల గ్రామానికి చెందిన కొమ్మూరి పెంటమ్మ అనారోగ్యంతో బాధపడుతుండగా రూ.5వేల ఆర్థికసాయం అందజేశారు. కార్యక్రమంలో సర్పంచుల ఫోరం మండలాధ్యక్షుడు లగ్గాని రమేశ్‌గౌడ్, బీఆర్ఎస్ మాజీ మండలాధ్యక్షుడు బాషబోయిన ఉప్పలయ్య, పల్లెర్ల సర్పంచ్ నాయిని నర్సింహారెడ్డి, బీఆర్ఎస్ గ్రామశాఖ అధ్యక్షుడు కాలే మల్లేశం, నిమ్మ రెడ్డి నరేందర్‌రెడ్డి, పరశురాములు, మహేశ్, శంకర్, భాను, బీరయ్య పాల్గొన్నారు.

భువనగిరి కలెక్టరేట్ : మండలంలోని బండసోమారం గ్రామానికి చెందిన కానుగంటి రాములు అనారోగ్యంతో మృతి చెందగా.. మాజీ జడ్పీటీసీ గుండేటి విజయ దత్తాద్రి సహకారంతో దత్తాత్రేయ ఫౌండేషన్ ఆధ్వర్యంలో రూ.5వేల ఆర్థిక సాయాన్ని బుధవారం రాములు కుటుంబ సభ్యులకు అందజేశారు. కార్యక్రమంలో డీసీసీ జనరల్ సెక్రటరీ నానం కృష్ణగౌడ్, సర్పంచ్ నానం పద్మాకృష్ణగౌడ్, మాజీ సర్పంచ్ సురుపంగ మాధవీఅయిలయ్య, కాంగ్రెస్ నాయకులు తుమ్మల ప్రభాకర్‌రెడ్డి, జువ్వగాని బాలస్వామి, దాసారపు నర్సింహ, దంతూరి శ్రీనివాస్, ఏమాళ్ల జైపాల్, నల్లమాసు జంగయ్య, మర్రిపల్లి శ్రీనివాస్, వల్లందసు దామోదర్, కిష్టయ్య పాల్గొన్నారు.

రామన్నపేట : మండలంలోని నీర్నెముకు లకు చెందిన ముత్యాల నర్సమ్మ ఇటీవల మృతి చెందగా.. జాంబవమహాసేన నాయకులు బుధవారం కుటుంబ సభ్యులను పరామర్శించి రూ.12,800 ఆర్థిక సాయం అందజేశారు. కార్యక్రమంలో నోముల యాదగిరి, నోముల మల్లేశ్, ముత్యాల భిక్షపతి, రాజశేఖర్, శ్రీరాములు, స్వామి, ముత్యాలు, సుదర్శన్, దానయ్య, శివ, విష్ణు పాల్గొన్నారు.

మృతి చెందిన నెమలి

కుక్కల దాడిలో నెమలి మృతి

యాదగిరిగుట్ట, జనవరి 17 : పట్టణంలోని యాదగిరికొండకింద బస్టాండ్ వద్ద బుధవారం కుక్కల దాడితో ఓ నెమలి మృతి చెందింది. బస్టాండ్ సమీపంలోని చింతకుండి వద్ద నెమలి సంచరిస్తుండగా కుక్కలు ఒక్కసారిగా దాడి చేశాయి. స్థానికులు గమనించి అటవీశాఖ అధికారులు సమాచారం అందించగా, అక్కడికి చేరుకున్న అధికారులు నెమలిని స్వాధీనం చేసుకున్నారు. పంచనామా నిర్వహించి నెమలిని పూడ్చి వేసినట్లు అధికారులు వెల్లడించారు.

పీడీఎస్ బియ్యం పట్టివేత

రాజాపేట, జనవరి 17 : అక్రమంగా తరలిస్తున్న 49 క్వింటాళ్ల పీడీఎస్ బియ్యాన్ని బుధవారం ఎస్‌వోటీ పోలీసులు పట్టుకున్నారు. మండలంలోని పుట్టిగూడెం గ్రామానికి చెందిన మూఢావత్ హరి, మూఢావత్ అలియా సోమారం గ్రామం నుంచి పుట్టిగూడెం తరలిస్తున్న పీడీఎస్ బియ్యాన్ని బొందుగుల గ్రామంలో ఎస్‌వోటీ పోలీసులు పట్టుకొని వాహనాన్ని పోలీస్ స్టేషన్‌కు తరలించారు. 49 క్వింటాళ్ల బియ్యాన్ని స్వాధీనం చేసుకొని కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ సుధాకర్‌రెడ్డి తెలిపారు.

ఆఫ్టర్ 9.. అంతా రచ్చ

పబ్ నిర్వాహకుడు సహా ఐదుగురి అరెస్ట్

బంజారాహిల్స్, జనవరి 17: అనుమతులు లేకుండా డీజే నడిపిస్తున్న ఆఫ్టర్ 9 పబ్ నిర్వాహకుడితో పాటు మరో నలుగురు వ్యక్తులను బంజారాహిల్స్ పోలీసులు అరెస్ట్ చేశారు. బంజారాహిల్స్ రోడ్ నం 14లోని ఆఫ్టర్ 9 పబ్‌లో రెండు రోజుల క్రితం బర్త్ డే పార్టీలో యువకుల మధ్యన జరిగిన గొడవలో నవీద్‌కు తీవ్ర గాయాలయ్యాయి. ఈ ఘటనపై దర్యాప్తు చేసిన పోలీసుల పరిశీలనలో అమ్యూజ్‌మెంట్ లైసెన్స్ లేకుండానే డీజే నడిపిస్తున్నట్లు తేలింది. ద